జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం | 12 | జనవరి | 2025 ◆ పేజీలు : 6



## ప్రయాణ సమయంలో ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలి

### కరీంనగర్ టౌన్ ఏసీపీ వెంకటస్వామి



*కరీంనగర్ క్రైం, జనవరి 11, (ప్రజాజ్యోతి)*

సంక్రాంతి పండగ సందర్భంగా ప్రయాణ సమయంలో ప్రయాణికులు బస్టాండుల్లో అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ టౌన్ ఏసీపీ వెంకటస్వామి సూచించారు,శనివారం కరీంనగర్ టౌన్ ఏసీపీ వెంకటస్వామి ఆర్ టి సి అధికారులతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు,ఈ సందర్భంగా ఏసీపీ మాట్లడుతూ సంక్రాంతి పండగ సందర్భంగా బస్ స్టాండులో

మిగతా 2 లో...

**సింగరేణి సహకారం ప్రశంసనీయం**

**అభివృద్ధితోనే విమర్శలకు సమాధానం**

**ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



## రామగుండంలో...
# నవ నిర్మాణానికి నాంది

*గోదావరిఖని, జనవరి 11 (ప్రజాజ్యోతి)*

రామగుండంలో నవనిర్మాణానికి నాంధీపలికినట్లు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు.శనివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో సింగరేణి అద్వర్యంలో నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం భూమి పూజా కార్యక్రమం నిర్వహించారు.రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్,మనాలి ఠాకూర్ దంపతులు హాజరై నగర మేయర్ బంగి అనిల్ కుమార్,ఎసిపి మడత రమేష్,సింగరేణి ఆర్జీ.1 జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ తో కలిసి భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గోదావరిఖనిని మహానగరంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో చేపట్టిన అభివృద్ధి పనులలో భాగంగా చౌరస్తాలో కూల్చివేతలు జరుగుతున్నా యన్నారు.గతంలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ స్థానంలో చిన్న చిన్న షాపులు కోల్పోయిన వారికి గాంధి నగర్ లోని సింగరేణి స్థలం తాత్కాలిక షాపులు నిర్మించి ఉపాధి కల్పించినట్లు గుర్తు చేశారు.వాటిని తిరిగి మున్సిపల్ అద్వర్యంలో తొలగించి నూతన షాపింగ్ మాల్ నిర్మించనున్నట్లు చెప్పారు.ఈ స్థలంలో సుమారు రూ.15 కోట్ల వ్యయంతో సుమారు 344 గదులను సింగరేణి సంస్థ నిదులతో నిర్మాణం చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.కాంప్లెక్స్ ద్వారా గోదావరిఖని

మిగతా 2 లో...



## పట్టభద్రులను కలుసుకుంటూ... సమస్యలు తెలుసుకుంటూ...

**ప్రచారంలో దూసుకుపోతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**

**కరీంనగర్ మార్క్ ఫెడ్ లో మార్నింగ్ వాకర్స్ తో ముఖాముఖీ**

*కరీంనగర్ బ్యూరో, జనవరి 11 (ప్రజాజ్యోతి)*

కరీంనగర్,ఆదిలాబాద్,నిజమాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు.ఉద్యోగ నిరుద్యోగ సమస్యలపైఅవగాహన ఉన్నతాను ఒకవైపు పట్టబదులను కలుస్తూ వారి సమస్యలను పరిష్కరిస్తూ ప్రచారంలో నరేందర్ రెడ్డి అందరికంటే ముందు వరుసలో ఉన్నాడు, శనివారం స్థానిక మార్క్ ఫెడ్ మైదానంలో వాకర్స్ తో ముఖాముఖి సమావేశం నిర్వహించి రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ ను ఉత్తర తెలంగాణలో హైదరాబాద్ తరహాలో అభివృద్ధి చేస్తానని వెల్లడించారు.పల్లెలన్నీ కనుమరుగు అయిపోయే ప్రమాదం ఉందని యువత బయట దేశాలకు వలస వెళ్తున్నారని,నిరుద్యోగ యువతను రూపుమాపేందుకు తన వద్ద ప్రత్యేక కార్యాచరణ ఉందని తను ఎమ్మెల్సీగా గెలిచిన

మిగతా 2 లో...

## నూతన పెట్రోల్ బంకును ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డి



*ముస్తాబాద్, జనవరి 11 (ప్రజాజ్యోతి)*

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో శనివారం ఓ ప్రైవేట్ పెట్రోల్ బంకు ప్రారంభానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మరియు సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ

మిగతా 2 లో...

## చిన్నారిపై...
# అఘాయిత్యం...?!



*కోనరావు పేట, జనవరి 11 (ప్రజాజ్యోతి):*

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావు పేట మండలంలోని కొలనూరు గ్రామంలోని అంగన్వాడి స్కూల్ కి వెళ్ళిన ఓ చిన్నారిపై అదే స్కూల్లో పనిచేస్తున్న ఆయా భర్త అఘాయిత్యానికి పాల్పడ్డాడని,ఇంటికి వెళ్లిన ఐదేళ్ల చిన్నారి ఆ కీచకుడు చేసిన పనిని అంతా తల్లిదండ్రులకు తెల్పడంతో వారు వైద్యులను సంప్రదించారు.అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఆ కీచకుడిపై కోనరావు పేట ఎస్సై ప్రశాంత్ రెడ్డి కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.ఈ సంఘటన గత వారం రోజుల క్రితమే జరిగగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చిందని అధికారులు చెబుతున్నారు. చిన్నారులను పరిరక్షించే శిశు సంక్షేమ శాఖ అయిన అంగన్వాడి కేంద్రానికి వెళ్ళినప్పుడే ఈ ఘటన జరగడం ఆ శాఖకు మచ్చ తెచ్చిందని మండల ప్రజలు అనుకుంటున్నారు. ఐసిడిఎస్ అధికారుల పర్యవేక్షణ లోపం వల్లనే ఈ ఘటన జరిగిందని బాధిత చిన్నారి కుటుంబ సభ్యులు వాపోతున్నారు.

**అంగన్వాడీ కేంద్రం పరిసర ప్రాంతంలో ఘటన...**

**కీచకుడు అంగన్వాడి ఆయా భర్త...?**

## రామగుండంలో... నవనిర్మాణానికి నాంది..

(మొదటి పేజీ తరువాయి... )

నగరానికి కొత్త రూపు తీసుకొస్తుందని తెలిపారు.ఈ ప్రాంత అభివృద్ధి కోసం అనేకపనులను చేపట్టామని,సింగరేణిద్వారా 500మెగావాట్లసామర్థ్యంగల హైడ్రో పవర్ ప్లాంట్ అండ్ సోలార్ ప్లాంట్ ను మేడిపల్లి ఓపెన్ కాస్ట్ లో ఏర్పాటు చేయబోతున్నామని, తద్వారా మేడిపల్లి గ్రామానికి పూర్వ వైభవం రాబోతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం,కార్పోరేటర్స్ మహంకాళీ స్వామి,పెద్దెల్లి తేజశ్వని ప్రకాష్,కొలిపాక సుజాత,దుబాసి లలిత,పాతిపెల్లి ఎల్లయ్య,ఎస్.ఓ.టు జిఎం రాంమోహన్,డి జీఎం పర్సనల్ కిరణ్ బాబు,అధికారులు డి.వి రావు,ఆంజనేయ ప్రసాద్,వర ప్రసాద్,అంజనేయులు,హనుమంత రావు పాల్గొన్నారు.

## పట్టభద్రులను కలుసుకుంటూ... సమస్యలు తెలుసుకుంటూ...

(మొదటి పేజీ తరువాయి... )

తర్వాత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తానని వెల్లడించారు.గత 30 యేండ్లలో చాలా మందికి విద్యార్థులకు అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందజేయడం జరిగిందని వెల్లడించారు.తమ విద్య సంస్థ లలో చదువుకున్న చాలా మంది విద్యార్థులు మంచి మంచి హోదాలో స్థిరపడి ఉన్నారని ఉమ్మడినాలుగు జిల్లాల పరిధిలో ఎక్కడికెళ్లిన చాలామంది విద్యార్థులు మేము మీ విద్య సంస్థలలో చదువుకున్నామని మీరు ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నారని తెలిసింది సార్ మీకు సేవ చేసుకునే అవకాశం మాకు వచ్చిందని గర్వంగా తెలియజేస్తున్నారని వెల్లడించారు.పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేస్తున్నట్టు వెల్లడించారు.బీఈడీ,బీఈడీ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న 450 మంది విద్యార్థులకు తన సొంత ఖర్చులతో జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో ఫంక్షన్ హాల్ లో నిపుణులైన అధ్యాపకులచే టెట్ కోచింగ్ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాలను బలోపేతం చేస్తనని వెల్లడించారు. ప్రెసిడెంట్ కల్వకుంట్ల ప్రమోద్ రావు, సెక్రటరీ గిరిధర్,శ్రీధర్ చారీ, మహేష్, అవుదరి శ్రీనివాస్, బీర్ల రాజు,వంగ హరీష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## నూతన పెట్రోల్ బంకును ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి... )

కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ప్రసంగిస్తూ రాజన్నసిరిసిల్ల జిల్లాలో కేటీఆర్ అనుచరులు దాదాపుగా 2000 ఎకరాల ప్రభుత్వ భూమిని గత ప్రభుత్వంలోని బిఆర్ఎస్ నాయకులు అక్రమంగా ఆక్రమించుకున్నారన్నారు.పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం వినియోగించవలసిన ప్రభుత్వ భూమిని కేటీఆర్ జిల్లాలోని తన అనుచరులకు అక్రమంగా కట్టబెట్టారని,మాటలు కోటలు దాటుతున్న వేళ మతిభ్రమించి మాట్లాడుతున్న కేటీఆర్ సిరిసిల్ల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కూర్చుని జిల్లాలో అసలు కబ్జాలే జరగలేదంటూ,వారు నిర్మించుకున్న బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం కూడా కబ్జా భూమిలోనే ఉందన్న విషయాన్ని మర్చిపోయారని ఎద్దేవా చేశారు.ఈ ఫార్ములా కేసులో ఇరుక్కున్న కేటీఆర్ రాష్ట్ర అభివృద్ధి కోసమే ఈ ఫార్ములా కార్ రేసును పెట్టామని చెప్పడం,దాని ద్వారా వచ్చిన 700 కోట్ల రూపాయలను రాష్ట్ర ఖజానాలో జమ చేయకపోవడంపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.తనను అరెస్టు చేస్తే రాజకీయ లబ్ధి కోసమే కృత్రిమ ఉద్యమాలు చేయడానికి పూనుకుంటున్న కేటీఆర్ ఆటలు సాగవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా,నియోజకవర్గ మరియు మండల,వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రయాణ సమయంలో ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి... )

రద్దీ ఎక్కువగా ఉన్నందున పిక్ పాకెటింగ్,చైన్ స్నాచింగ్ లతో పాటు ఎటువంటి ఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టామని, అదనంగా సిబ్బందిని సైతం కేటాయించామని తెలిపారు.రానున్న మూడు రోజుల్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా వుండనున్నందున ఆర్ టి సి అధికారులు, బస్టాండులో జరిగే దొంగతనాలు, ప్రయాణికులు తీసుకోవలసిన జాగ్రత్తలను నిత్యం మైకుల్లో ప్రకటించేలా చర్యలు తీసుకోవాలని సూచించామన్నారు.అంతేకాకుండా బస్టాండ్ లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేసేలా చూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ టి సి డిప్యూటీ రీజినల్ మేనేజర్ భూపతి రెడ్డి,డిపో–I మేనేజర్ విజయమాధురి,ఆర్ టి సి అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ సురేష్,కార్గో ఇంచార్జి రామారావు వన్ టౌన్ ఎస్సై భాస్కర్ రెడ్డి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతాంగానికి సాగు ,తాగు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### రైతాంగానికి 10 లక్షల ఎకరాలకు సాగునీరు

### రైతులకు సాగునీటి సరఫరా పై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దు

### ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



*జగిత్యాల బ్యూరో, జనవరి 11 (ప్రజాజ్యోతి):*

రైతాంగానికి సాగునీటి అందించడమే ప్రభుత్వ లక్ష్యమని సాగునీటి సరఫరాలో రైతులు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో శనివారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సాగు నీటి సరఫరా మేడిగడ్డ, అన్నారం సుందిళ్ళ కుంగిపోయాయి . దీంతో కాళేశ్వరం ద్వారా సాగు నీరు అందించే భారం ఎస్ ఆర్ ఎస్ పి పై పడుతున్నప్పటికి సాగు నీటికీ ఇబ్బంది లేకుండా పది లక్షల ఎకరాలకు సీఎం రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి కాళేశ్వరం లోటు కనపడకుండా చర్యలు చేపట్టారు. ఖరీఫ్ లో ఉమ్మడి రాష్ట్రం కన్న ధాన్యం అధికంగా దిగుబడి వచ్చింది. వ్యవసాయం, రైతాంగానికి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యం ఇస్తోంది.. బీజేపీ ఏ రాష్ట్రంలో కూడా రైతులకు రుణ మాఫీ చేయడం లేదు. రుణ మాఫీ చేయాలనే ఆలోచన కూడా చేయడం లేదు.. రైతులను రుణ విముక్తులను చేసేందుకు రుణ మాఫీ చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ మాత్రమే. రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదు..సాగు యోగ్యమైన భూమి ఎంత మొత్తం అనే పరిమితి లేకుండా, ఏవిధమైన ఆంక్షలు లేకుండా రైతు భరోసా 26 నుండి అమలు చేయనున్నామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు అని గుర్తు చేశారు. బీజేపీ ప్రభుత్వం కిసాన్ సమ్మన్ నిది కింద రైతులకు ఎంత భూమి ఉన్న కేవలం 6000 మాత్రమే ఇస్తోందని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎకరానికి 12000 ఇస్తుందని అన్నారు. సాగు నీటికి సమస్య లేకుండా, విద్యుత్ కు కొరత లేకుండా చర్యలు తీసుకున్నాం. ధాన్యానికి రు.500 బోనస్ ఇస్తున్నాం. ప్రతిపక్షాలు రైతులను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. రోళ్ళ వాగు ఎనిమిదేళ్లుగా పూర్తి కాకపోవడంతో తో సాగు నీటి సమస్య ఏర్పడింది. సాగు నీటి సమస్యను రైతులు ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కు దృష్టికి తీసుకు రావడంతో సమీక్షించి ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ కలెక్టర్ తో సమీక్ష సమావేశం నిర్వహించి, నీటి విడుదలకు చర్యలు చేపట్టారు. గోదావరి నది పై సుమారు 15 ఎత్తి పోతల పథకం అండగా, గోదావరిలో నీరు లేక సాగు ప్రశ్నార్థకం అయింది. 11,946 ఎకరాల సాగు కు నీరు అందించేందుకు ఒక టీ ఏం సీ నీరు అవసరం అవుతుందని, సాగు నీరు విడుదల కు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళినం. ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, 1టీ ఏం సీ నీరు విడుదలకు కృషి చేసినం. రైతులు నీరు వృథా కాకుండా పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి. వరద కాలువ నీరు జగ్గసాగర్ నుండి పెద్దాపూర్ వాగు ద్వారా బోర్న పల్లి వద్ద గోదావరి వద్ద కలుస్తుంది. అధికారికంగా ఒక టీ ఏం సీ నీరు విడుదల చేసీ రైతులకు సాగు నీరు అందిస్తున్నాం.. గతంలో బీ ఆర్ ఎస్ ఏం చేశారో గుర్తు చేసుకోవాలి. రోళ్ల వాగు సాంకేతిక లోపం తో తెగిపోయి, వందల ఎకరాల్లో భూములు కోతకు గురి అయ్యింది. ఉపాధి హామీ భూమి లేని కూలీలకు 12000 అందజేయనున్నం. వ్యవసాయ పంటలకు మద్దతు ధర అందజేయడం ప్రభుత్వ బాధ్యత. యాసంగిలో కూడా సన్నరకాలకు రు.500 బోనస్ అందజేస్తాం. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. గోదావరిలో నీరు లేక ఎత్తిపోతల పై ఆధారపడిన రైతులు ఆందోళన చెందడం తో కలెక్టర్ తో సమీక్షసమావేశమ నిర్వహించి మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి దృష్టి కి తీసుకెళ్ళినం. రైతులను ఆదుకోవాలని సంకల్పం తో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తమ అనుభవం తో పంటల సాగు కు నీటి విడుదలకు ఇంజనీర్లను మెప్పించి, ఒప్పించి నీటి విధులకు కృషి చేశారు. రంగదాముని పల్లి కి ప్రతి సారి జీవన్ రెడ్డి సాగు నీరు విడుదల చేశారనీ గుర్తు చేశారు. రోళ్లేవాగు పూర్తి చేసి ఉంటే ధర్మపురి రైతులు సాగు నీటికి ఇబ్బంది పడే పరిస్థితి ఉండేది కాదు. బీ ఆర్ ఎస్ ప్రభుత్వం కమీషన్ల పై దృష్టి పెట్టి రైతులను విస్మరించింది. రైతుల విలువైన భూములు లాక్కొని 300 కోట్ల ప్రతిపాదనలు చేసి, కమిషన్ ల కోసం బడ్జెట్ పెంచారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం తూకంలో కోత లేకుండా సేకరించామని, గతంలో బీ ఆర్ ఎస్ పాలనలో నాలుగు ఐదు కిలోల కోత విధించారని విమర్శించారు. జగిత్యాల, ధర్మపురి నియోజక వర్గ రైతులను ఆదుకునేందుకు 11,946 ఎకరాల సాగుకు ఒక టీ ఏం సీ నీటి విడుదలకు కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి ప్రభుత్వ విప్ ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ కుతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు దుర్గయ్య బండ శంకర్ పొలాస నందయ్య చలగల రాజేందర్ ఉప్పాల అశోక్ కొత్త మోహన్ స్వామి రెడ్డి పూర్ణచందర్ రెడ్డి, రాధా కిషన్ మొగిలి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరు పాల్గొన్నారు.

---

# రోడ్డు భద్రత అందరి బాధ్యత

### ప్రమాదాల నివారణకై జాగ్రత్తలు తీసుకోవాలి

### రోడ్డు భద్రత అవగాహనతోనే ప్రమాదాల నివారణ



*జగిత్యాల, జనవరి 11 (ప్రజాజ్యోతి):*

రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని జగిత్యాల జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ రహదారిపై ఉండే సూచనలు పాటిస్తే ప్రమాదాలను చాలా మట్టుకు అరికట్టవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ పై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ పెట్టుకొని వాహనాలు నడిపితే ప్రమాదం జరగ కుండ ఉంటుంది అని తెలిపారు హెవీ వెహికల్ డ్రైవర్లు , ద్విచక్రవాహన దారులు సెల్ ఫోన్ లో మాట్లాడుతూ వాహనం నడపడం, మద్యం తాగి నడపడం వల్లే ఎక్కువ శాతం ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలుస్తుందన్నారు. అంతేకాదు డ్రైవర్లకు సైతం విశ్రాంతి ఖచ్చితంగా అవసరమన్నారు. డ్రైవర్లకు కంటి పరీక్షలు, బీపీ, షుగర్ వంటి చెకప్ చేయించుకుంటే మంచిదన్నారు.కొంత మంది తమ గమ్యస్థానాలకు చేరుకోవాలన్న ఆతృతతో పరిమితికి మించి ఆటోలో ప్రయాణించడం అదికూడా ప్రమాదాలకు దారితీస్తుందన్నారు. ఎలాంటి వాహనాలైనా హెవీ వహనాలకు స్టాండర్డ్ 3 ఎమ్ ఎమ్ ఆవేరీ రిఫ్లెక్ట్ సైట్ రేడియం స్టిక్కర్లు ఒరిజినల్ కంపెనీ లవి వాహనాలకు వెనకభాగంలో రెడ్ రేడియం స్టిక్కర్, ముందు భాగం వైట్ రేడియం స్టిక్టర్ తో పాటు ఆ వాహనానికి సంబంధించిన రికార్డులతో పాటు వాహనం కండీషన్ లో ఉందా లేదా అన్నది చూశాకే అనుమతి ఇస్తున్నామన్నారు. ఈ కాలంలో మైనర్ నుండి మేజర్ అయ్యాకనే వాహనాలు నడిపాలని సూచించారు ఈ రోజుల్లో ఇంట్లోని తల్లిదండ్రులు వారి వారి పిల్లలకు 18 సంవస్త్రాలు నిండాకుండానే కాలేజ్ లకు వెళ్లాడాని ద్విచక్రవాహనంలు ఇస్తున్నారు ఇలా ఇవ్వడం మూలంగా ఏదయినా ప్రమాదం జరిగితే 199A ఆక్ట్ ప్రకారం తల్లిదండ్రులకు వాహనదారులకు శిక్ష పడుతుంది అని తెలిపారు ఇలా చిన్న పిల్లలకు వాహనాలు నడపడంనకు ఇవ్వడం మూలంగా లక్షల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి అని తెలిపారు అలాగే ప్రతి ఒక కాలేజీ ల వద్ద చాల ద్విచక్రవాహనాలు పార్కింగ్ చేసి ఉంటున్నాయి ఇంటర్ కాలేజ్ లలో చదివే పిల్లలకు 18 సంవస్త్రలు కూడా వుండయి అలాంటి వారు వారు వాహనాలపై కాలేజీ లకు వెళుతున్నారూ ప్రతి ఒక తల్లిదండ్రులు ఇలాంటి వాటి పై దృష్టి పెట్టాలి ఇలాంటి ప్రమాదాలు జరగకుండ ఉండాలి అంటే మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా ఉండాలని అలాగే కాలేజీ, పాఠశాలల యాజమాన్యం ఒక కంట కనిపెడుతూ ఉండాలని ఒక వేళా పిల్లలు వాహనాలపై వస్తే తల్లిదండ్రులకు తెలిపి వాటి వల్ల జరిగే ప్రమాదాలను వివరించి వాహనాలపై రాకుండా వెళ్లకుండా చూడాలని తల్లిదండ్రులకు తెలపాలని తెలియచేశారు ఒకవేళ మైనర్ పిల్లలు వాహనాలు నడిపితే ప్రమాదాలు జరగగా చాలా మంది మృత్యువాత పడ్డారని,చాలా మంది అంగవైకల్యం చెందారన్నారు.

# రామగుండంలో డైవర్షన్ పాలన

**అభివృద్ధి జపంతో కూల్చివేతల పర్వం**

**దినదినగండంగా చిరు వ్యాపారుల పరిస్థితి**

**రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి**

*గోదావరిఖని, జనవరి 11 (ప్రజాజ్యోతి)*




రామగుండంలో డైవర్షన్ పాలన కొన సాగుతుందని మాజీ ఎమ్మెల్యే,బిఆ ర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ ఆరోపించారు.శని వారం గోదావరిఖని ప్రధాన చౌరస్తా లోని టీబీజీకేఎస్ కార్యాలయంలో జరి గిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రజల దృష్టిని మరల్చేం దుకేఅభివృద్ధి జపంతో కూల్చివేతల పర్వం కొనసాగుతుందని ఆక్షేపిం చారు.రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అభివృద్ధి సుందరీకరణ పేరుతో ఎన్టీపీసీ,గోదావరిఖనిలో చిరు వ్యాపారుల దుకాణాలను కూల్చివేస్తూ వారి జీవితాలను రోడ్డుపైకి తీసుకో చ్చారని వాపోయారు.దినదిన గండం గా బతికే పరిస్థితి నెలకొందన్నారు. ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను నెర వేర్చకుండా ఈ ప్రభుత్వం దాటవేస్తుం దని,ఎన్నికల సమయంలో ప్రజలకి చ్చిన మహాలక్ష్మి పథకం కింద మహి ళలు నెలకు రూ.2500 వృద్ధులకు రూ.4వేల పెన్షన్ రైతులకు రైతు భరోసా కింద రూ.15 వేల పెట్టుబడి సహాయం ఇప్పటి వరకు అమలు కాలే దన్నారు.సంవత్సర కాలం గడుస్తున్న ప్పటికి ఈ ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు.ఓసిపి 5 బాస్టింగ్ లతో పరి సర ప్రాంతాల నివాసాలు పూర్తిగా దెబ్బతింటున్నాయన్నాయని వాటిపై సింగరేణి యాజమాన్యంతో మాట్లాడా లన్నారు.సింగరేణి క్వాటర్స్ కు మౌలిక వసతులు కల్పించాలని,దుకాణాలను కూల్చడం కాదని,కాపాడాలని సూచిం చారు.ఎన్నికల సమయంలో ప్రజలకి చ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.విలేఖరుల ఈ సమా వేశం లో రామగుండం కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు,కార్పోరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణవేణి,నాయకులు నడి పెల్లి మురళీధర్ రావు,ఎన్. మారుతి, బోడ్డు రవీందర్, నూతి తిరుపతి,సట్టు శ్రీనివాస్,జక్కుల తిరుపతి,ఇరుగు రాళ్ల శ్రావణ్,శేషగిరి వెంకన్న,ఆవు నూరి వెంకటేష్,ముద్దసాని సంధ్యా రెడ్డి,రాజేష్,ఆతరోద్దీన్ పాల్గొన్నారు.

## తెలంగాణ యునైటెడ్ మోటర్ వైన్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్,కరీంనగర్ ఎలక్ట్రికల్ వైన్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

*కరీంనగర్ బ్యూరో, జనవరి 11, (ప్రజాజ్యోతి)*

తెలంగాణ యునైటెడ్ మోటర్ వైన్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్,కరీంనగర్ ఎల క్ట్రికల్ వైన్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ చేసారు.శుక్ర వారం బిజెపి కార్యాలయంలోని రాష్ట్ర ఉపాధ్యక్షులు పామరాజు రామారావు, కరీం నగర్ జిల్లా అధ్యక్షులు దొంత రవీందర్, ప్రధాన కార్యదర్శి తిప్పర్తి రత్నాకర్,కోశా ధికారి గడ్డం శ్రీనివాస్,ఉపాధ్యక్షులు దొంతమల్ల రవి లతో కలిసి కేంద్రమంత్రి బండి సంజయ్ కి శాలువాతో సన్మానించారు. అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ చేతుల మీదుగా నూతన క్యాలెండర్ 2025 ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులతో బండి సంజయ్ కాసేపు ముచ్చటించారు.నాయకులు, సభ్యులు,కలిసిమెలిసి పనిచేసుకోవాలని,ఐక్యమత్యంగా వుంటూ యూనియన్ ను బలోపేతం చేసుకోవాలని సూచించారు.అనంతరం యూనియన్ జిల్లా అధ్యక్షులు దొంత రవీందర్ మాట్లాడుతూ.కేంద్రమంత్రి బండి సంజయ్ ని కలవడం, వారితో క్యాలెండర్ ఆవిష్కరించుకోవడం మాకు, మా సభ్యులకు చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో పొల్లాల వీరేశం, వెంకట,గంగాధర్, ఎస్.కె గౌస్, ఏ నాగులు, కార్యదర్శులు సిహెచ్ శ్రీనివాస్, ఇ సుభాష్, టి వేణుగోపాల్, జాఫర్ హుస్సేన్, టి నాగరాజు, కె రమేష్, ఏం బాలా చారి, జి మహిపాల్ రెడ్డి, డి రాజు, డి మురళి, సిహెచ్ రమేష్, టి ఓదెలు, జి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పోతుపేద్ది ప్రబాకర్ రెడ్డి 36 వ. వర్దంతి వేడుకలు

**ప్రభాకర్ రెడ్డి సేవలు మరువలేనివి..**

**మాజీ పి ఎస్. సి చైర్మన్ గుజ్జులా రాజిరెడ్డి..**

*ముత్తారం జనవరి, 11 (ప్రజా జ్యోతి)*

మండలంలోని ఓడేడు గ్రామ మాజీ సర్పంచ్ పోతిపెద్ది ప్రభాకర్ రెడ్డి వర్ధంతి సంద ర్భంగా అయన విగ్రహనికి అయన సోదరుడు బి అర్ ఎస్ మండల శాఖ అద్యక్షుడు పోతుపేద్ది కిషన్ రేడ్డి కుటుంబ సబ్యులతో కల్సిపూల మాలలు వేసి నివాలులు అర్పించారు ఓడేడ్ సర్పంచ్ గా సేవలందిస్తున్నా ప్రబాకర్ రేడ్డి ని 11 జనవరి 1989 నాడు ఉమ్మడి వరగంల్ జిల్లా చిట్యాల మండలం కాలువ పల్లి తన వ్యవ సాయ పంటను చూడడానికి వేల్లినా ప్రబాకర్ రేడ్డి మావోస్టులు ఎన్ కౌంటర్ చేసారు ఈ సందర్బంగా అయన గ్రామానికి చేసినా సేవలను కోనియాడరు ఈ కార్యక్రమంలో కుటుంబ సబ్యులు పోతుపేద్ది రమేష్ రేడ్డి రాజేష్ రేడ్డి లతో చందు పట్ల రమణ కుమార్ రేడ్డి పోతుపేద్ది రమణరేడ్డి లతో నాయకులు మాజీ సింగల్ విండో చైర్మేన్ గుజ్జుల రాజిరేడ్డి మాజి వైస్ యంపిపి సుదాటి రవిందర్ రావు, మాజీ సర్పంచ్ ల పోరం అద్యక్షుడు నూనే కుమార్ మాజీ సర్పంచ్ లు ఓడ్నాల రాజు, మాజీ సర్పంచ్ ఇల్లందుల అశోక్ లతో నాంసాని సమ్మయ్య శేరు స్వామి, ముస్కే సదానందం, నరేడ్ల రమేష్, దాసరి దామోదర్, గ్రామస్తులు పాల్గోన్నారు



## జమ్మికుంట బిజెపి పట్టణ అధ్యక్షుడు గా కొలకాని రాజు

*జమ్మికుంట, జనవరి11, (ప్రజాజ్యోతి):*

జమ్మికుంట బిజెపి పట్టణ అధ్యక్షుడు గా రామన్నపల్లికి చెందిన కొలకాని రాజు ని నియమించినట్లు బీజేపీ జిల్లా ఎన్నికల అధికారి సంకినేని వెంకటేశ్వర రావు తెలి పారు.. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి శనివారం నియామక పత్రాన్ని రాజు కి అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కొలకాని రాజు మాట్లాడుతూ పట్టణంలో బిజెపి బలోపేతానికి తన వంతు కృషి చేస్తూ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు కి కృషి చేస్తన్నారు... తనపై నమ్మకంతో పట్టణ అధ్యక్షులు గా అవకాశం కల్పించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కి, బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణ రెడ్డి కి, జమ్మికుంట బూత్ అధ్యక్షులందరికీ, సిని యర్ నాయకులందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.



## సామాన్య కార్యకర్తలను అందలమెక్కించే పార్టీ బిజెపి

**బిజెపి నేత బత్తిని ప్రశాంత్**

*చొప్పదండి, జనవరి 11 (ప్రజా జ్యోతి):*



సామాన్య కార్యకర్తలకు కూడా అవ కాశం కల్పించి అందలమెక్కించే పార్టీ బిజెపి అని చొప్పదండి పట్టణ బిజెపి నాయకుడు బత్తిని ప్రశాంత్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను కిందిస్థాయి వరకు తీసుకెళ్లడానికి మండల ప్రధాన కార్యద ర్శిగా, పట్టణ అధ్యక్షునిగా పార్టీ తనకు అవకాశం కల్పించిందని తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా పార్టీలో వివిధ హోదాలు కల్పించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు ఈ సందర్భంగా కృత జ్ఞతలు తెలిపారు. ప్రజలు, కార్యకర్తల సహకారంతో పట్టణ ప్రజా సమస్యలపై పలు ఆందోళనలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే వివిధ రకాల సంక్షేమ పథకాలను అర్హులకు అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చినట్లు వివరించారు. ప్రజలకు మేలు చేయడానికి నిర్వహించిన ఆందోళనలకు మద్దతునిచ్చిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో తమ వార్తల ద్వారా చేయూతనందించిన పాత్రికేయులకు కూడా ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించినమండల బిఆర్ఎస్ అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి..



*ముత్తారం జనవరి, 11 ప్రజా జ్యోతి*

మండలంలోని ఓడేడు గ్రామానికి చెందిన పొలం లచ్చమ్మ (90) సంవత్స రాలు గల వృద్ధురాలు అనారోగ్యంతో గత కొద్దిరోజుల క్రితం మృతి చెందగా మిత్రురాలి కుటుంబాన్ని పరామర్శించి, మృతురాలి చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. ఈ క్రమంలో గత నెల రోజుల క్రితమే మృతు రాలి కొడుకు రాజయ్య మృతి చెంది దుఃఖంలో ఉన్న ఆ కుటుంబానికి మళ్లీ వృద్ధురాలు మృతి చెందడంతో వారి కుటుంబం దుఃఖ సంద్రంలో మునిగిపో యింది.కాగా మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ కిషన్ రెడ్డి ఓదార్చి, 25 కేజీల బియ్యంతో పాటు రెండు వేల రూపాయల ఆర్థిక సహా యం అందించారు. వారి వెంట బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నారెడ్ల రమేష్, ఎండి రహీముద్దీన్, బెల్లంకొండ సుమన్ తో పాటు పాల్గొన్నారు.

## మండల బిజెపి అధ్యక్షునిగా మొగిలి మహేష్

**పట్టణ అధ్యక్షునిగా శ్రావణ్**

*చొప్పదండి, జనవరి 11 (ప్రజా జ్యోతి):*

చొప్పదండి మండల బిజెపి అధ్యక్షునిగా ఆర్నకొండ గ్రామానికి చెందిన మొ గిలి మహేష్, పట్టణ అధ్యక్షునిగా చిల్ల శ్రావణ్ కుమార్ నియమితులయ్యారు. వారు ఇరువురు మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, జిల్లా ఇన్చార్జి వెంకటేశ్వరరావు, జిల్లా బిజెపి అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బూతు స్థాయి నుండి పటిష్టతకు కృషి చేస్తామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ విజయానికి అహర్నిశలు పాటుపడతా మని పేర్కొన్నారు.





# తాటి చెట్టు పై నుండి పడి గీతకార్మికునికి గాయాలు



**జమ్మికుంట, జనవరి11, (ప్రజాజ్యోతి ):**

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో నాగపూరి విజయ్ అనే గీత కార్మికుడు ప్రమాదవశాత్తూ తాటి చెట్టు పై నుండి పడి తీవ్ర గాయాలు అయ్యాయి.రోజు వారి దినచర్యలో భాగంగా కల్లు గీసుకోవడానికి వెళ్లగా అక్కడ ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడిపోగా తోటి గీత కార్మికులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జమ్మికుంట గీత కార్మిక మండల అధ్యక్షుడు పూదరి విజయ్ మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే స్పందించి సదరు గీత కార్మికున్నీ ఆదుకోవాలని వారు కోరారు.

# ఇల్లందకుంట బిజెపి మండల అధ్యక్షుడు గా బైరెడ్డి రమణారెడ్డి




**ఇల్లందకుంట, జనవరి11, ( ప్రజాజ్యోతి ):**

ఇల్లందకుంట బిజెపి మండల అధ్యక్షుడు పాతర్లపల్లి గ్రామానికి చెందిన బైరెడ్డి రమణారెడ్డి ని నియమించినట్లు బీజేపీ జిల్లా ఎన్నికల అధికారి సంకినేని వెంకటేశ్వర రావు తెలిపారు.. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి శనివారం నియామక పత్రాన్ని రమణారెడ్డి కి అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బైరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ మండలం లో బీజేపీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు కి కృషిచేస్తన్నారు...తనపైనమ్మకంతో మండల అధ్యక్షులు గా అవకాశం కల్పించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కి, బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణ రెడ్డి కి, బూత్ అధ్యక్షులందరికీ, సినియర్ నాయకులందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

# బిజెపి మండల అధ్యక్షునిగా మిర్యాల్ కార్ బాలాజీ..

**కోనరావు పేట జనవరి 11(ప్రజాజ్యోతి ):**

భారతీయ జనతా పార్టీ కోనరావు పేట మండల నూతన అధ్యక్షునిగా మీర్యాల్ కార్ బాలాజీ నియమించబడ్డారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ మండలంలో భారతీయ జనతా పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తానని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతామని, పార్టీ క్యాడర్ను కంటికి రెప్పలా కాపాడుకుంటూ ముందుకు వెళ్తానని అన్నారు.తన నియామకానికి సహకరించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్, జిల్లా అధ్యక్షుడు ప్రతాప్ రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, మండల నాయకులకు,కార్యకర్తలకు, ఆయన ధన్యవాదాలు తెలిపారు.



# స్రవంతి జూనియర్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

## సాంప్రదాయ కళలు, సాంస్కృతిక విలువలు ఉట్టిపడే ముగ్గులు

## కైట్ పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు

**జమ్మికుంట, జనవరి11,ప్రజాజ్యోతి:**

జమ్మికుంట పట్టణంలోని స్రవంతి జూనియర్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు..ఈసందర్భంగానిర్వహించిన రంగవల్లుల, కైట్స్ పోటీలు విద్యార్థులలో ఎంతగానో ఆసక్తిని పాల్గొని విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శిస్తూ అద్భుతమైన రంగవల్లులను రూపొందించారు..కైట్స్ ఎగరవేయడం లో విద్యార్థులు తమ నైపుణ్యం తో అత్యంత దూరం వెళ్లేలా ఎగురవేశారు.. రంగవల్లుల ముగ్గుల లో సాంప్రదాయ కళలు, సాంస్కృతిక విలువలు, ప్రస్తుతం జరుగుతున్న సంఘటనలు ఇలా అనేక అంశాలను ఆధారంగా చేసుకుని రంగవల్లులు రూపొందించారు.ఈ పోటీల్లో విద్యార్థులు తమ మిత్రులతో కలిసి పనిచేస్తూ జట్టుగా పోటీ పడ్డారు. ఇది వారిలో సహకార స్ఫూర్తిని పెంపొందిస్తుంది అని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు పేర్కొన్నారు.ఈ పోటీల ద్వారావిద్యార్థులలో కళాత్మక నైపుణ్యాలు పెరుగి సామాజిక స్పృహ పెరుగుతుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో న్యాయనిర్ణేతలుగా భౌతిక శాస్త్రం అధ్యపకురాలు సునీత, ఇంగ్లీష్ అధ్యపకురాలు శ్రావణి పాల్గొని రంగవల్లులలో సాంస్కృతిక సాంప్రదాయ కలలను ఉట్టిపడేలా తీర్చిదిద్దిన ముగ్గులలో ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను ఎంపిక చేశారు.. ఈ బహుమతులు గణతంత్ర దినోత్సవం రోజున అందించనునట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ,ప్రిన్సిపాల్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు, నడిపెల్లి శ్రీనివాస్ రావు, అధ్యాపకులు కొండ విజయ్,రహమాన్,కిషన్,సమ్మయ్య,తిరుపతి,అజార్, విద్యార్థులు పాల్గొన్నారు..





# రైతుల కరెంటు మోటార్ల చోరీ

**చొప్పదండి, జనవరి 11 ( ప్రజాజ్యోతి ):**

రైతులకు చెందిన 65 వేల రూపాయల విలువచేసే కరెంటు మోటార్లు చోరీకి గురైనట్లు చొప్పదండి ఎస్ఐ గొల్లపల్లి అనూష శనివారం తెలిపారు. చొప్పదండి గ్రామ శివారులో ఆర్నకొండ వరకు ఎస్సారెస్పీ మెయిన్ కెనాల్ వెంట ఐదుగురు రైతులు కరెంటు మోటార్లు పెట్టి వ్యవసాయం చేసుకుంటున్నారు. మోటార్ల చోరీపై రైతు బండారి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

## ట్రాక్టర్ డ్రైవర్ పై కేసు నమోదు...

ట్రాక్టర్ ను అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి ఇంటిని ధ్వంసం చేసిన ట్రాక్టర్ డ్రైవర్ ఆవుల రమేష్ పై కేసు నమోదు చేసినట్లు చొప్పదండి ఎస్సై గొల్లపల్లి అనూష శనివారం తెలిపారు. అంబేద్కర్ చౌరస్తా సమీపంలోని చీలుకునూరి లక్ష్మీరాజం ఇంటిని ఇసుకలోడుతో వస్తూ అతి వేగంతో నడిపి ఇంటి ప్రహరీ గోడను, ఇల్లును ఢీకొట్టాడు. దీంతో సుమారు 1 లక్ష 50 వేల రూపాయల వరకు నష్టం జరిగింది. ఇంటి యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

# కోడిపందాల స్థావరంపై టాస్క్ ఫోర్స్ దాడి



**కరీంనగర్ క్రైం, జనవరి 11, ( ప్రజాజ్యోతి ):**

కరీంనగర్ రేకుర్తిలో శనివారం కోడి పందాలు నిర్వహిస్తుండగా జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేశారు.టాస్క్ ఫోర్స్ ఏసీపీ గోపతి నరేందర్ తెలిపిన వివరాల ప్రకారం ఈ దాడుల్లో ఇద్దరు వ్యక్తులు,ఒక కోడి పుంజుని స్వాధీనం చేసుకున్నామన్నారు, కొత్తపల్లి రేకుర్తి ఇందిరమ్మ కాలనీకి చెందిన సయ్యద్ బురాన్ (54),ఒక మైనర్ బాలుడు పట్టుబడగా,వారితో పాటు పందెం పాల్గొన్న కోడి పుంజును,ఐదు వందల రూపాయలను స్వాధీనం చేసుకుని కొత్తపల్లి కొత్తపల్లి ఎస్సై సాంబమూర్తికి అప్పగించినట్లు తెలిపారు.

# చిగురుమామిడికి చెందిన పోలు సతీష్ కు డాక్టరేట్..

## ★ శాలువా కప్పి ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ నాయకులు...

**చిగురుమామిడి జనవరి 11(ప్రజా జ్యోతి )**

:కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన పోలు సతీష్ కు పీహెచ్.డీ పట్టా లభించింది.డా.వి.బాపూజీ ఆధ్వర్యంలో డిటెక్షన్ ఆఫ్ డి డి ఓ ఎస్ అటాక్స్ ఇన్ క్లౌడ్ యూసింగ్ మెషిన్ లెర్నింగ్ అల్గారితం అనే అంశంపై పరిశోధన చేసినందుకు ఆచార్య పోలు సతీష్ మణిపూర్ లోని బిర్ టికెందర్ జిత్ యూనివర్సిటీ వారు డాక్టరేట్ పట్టా ప్రధానం చేసినట్లు చెప్పారు.ఈ సందర్భంగా పోలు సతీష్ మాట్లాడుతూ పలు జాతీయ జర్నల్స్ లో పరిశోధన పత్రాలను సమర్పించానని సతీష్ చెప్పారు.కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ లో డాక్టరేట్ పట్టా సాధించేందుకు సహకరించిన కుటుంబ సభ్యులు అంజలి, ఐశ్వర్య, సాన్విక, రిత్విక్ ( వారి పిల్లలు) తల్లి తండ్రి పోలు భూలక్ష్మీ `రాజమౌళి, అన్నా వదిన పోలు స్వప్న శ్రీనివాస్ లకు ఈ సందర్భంగా సతీష్ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,హుస్నాబాద్ జేఏసీ కో కన్వీనర్ మేకల వీరన్న యాదవ్,ఓయూ జేఏసీ వైస్ చైర్మన్ గంపల శ్రీనివాస్, జేఏసీ సభ్యులు అనబోని రమేష్, కాశవేణి రవి,జనవేణి శ్రీనివాస్, బత్తుల రవీందర్,వంగల మల్లేషం,ఇనుగాల శ్రీనివాస రెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు పోలు స్వప్న శ్రీనివాస్,బోనవేని జ్యోతి, మండల ప్రధాన కార్యదర్శి పూల లచ్చిరెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ షాబుద్దీన్, సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవిందర్ రెడ్డి, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



# మార్కెజి ఇంతేజామి కమిటీ మిల్లతే ఇస్లామీయ అధ్యక్ష ఎన్నికలు

## భారి మెజారిటీ తో గెలిపించిన రజియుద్దిన్ అక్తర్ జానీ

**మెట్ పల్లి ప్రతినిధి, జనవరి 11, ప్రజా జ్యోతి:**

మెట్ పల్లి మర్కజి కమిటీ మిల్లతే ఇస్లామియా అధ్యక్షునిగా భారీ మెజార్టీతో రజియోద్దీన్ అత్తర్ జానీ గెలుపొందారు. అధ్యక్ష ఎన్నికల కోసం నలుగురు అభ్యర్థులు బరిలో ఉండగా రజియోద్దీన్ అక్తర్ జానీ 583 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు .మెట్పల్లి పట్టణంలోని 16 మసీదులలో ఎన్నికల నిర్వహించారు 1892 ఓట్లు పోలయ్యాయి రజియుద్దిన్ అక్తర్ జానీ 1070, షేక్ వకీల్ 487, షేక్ మొహమ్మద్ 487, మహమ్మద్ అమీర్ 56, ఓట్లు వచ్చాయి.583 ఓట్ల భారీ మెజార్టీతో రజియోద్దీన్ అక్తర్ జానీ గెలుపొందినట్లు ఎలక్షన్ కమిషనర్ అజహర్ అలం ఖాన్ అన్నారు. ఈ పదవి కాలం 2025 నుండి 2027 వరకు కొనసాగుతుందని అన్నారు. అనంతరం రజియోద్దీన్ అక్బర్ జానీ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఇంత భారీ మెజార్టీతో గెలిపించిన మత పెద్దలకు యువతకు ముస్లిం మైనార్టీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.ముస్లిం మైనార్టీ సమస్యలు పరిష్కారానికి అహర్నిశలు కృషిచేస్తానని అన్నారు.వివిధ పార్టీల రాజకీయ నాయకులు మైనార్టీ సోదరులు యూత్ నాయకులు ఘనంగా సన్మానించారు.



# వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ చేసిన కేకే మహేందర్ రెడ్డి



**ముస్తాబాద్ జనవరి 11(ప్రజాజ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని గూడెం గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర వడ్డెర సంఘం ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి హాజరై నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడ్డే ఓబన్న జనవరి 11న రేనాటి ప్రాంతంలో జన్మించారని సంచార జాతి వడ్డెర కులానికి చెందిన ఓబన్న బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధీనంలో ఉన్న సమయంలో రేనాటి పాలెగాళ్లకు మరియు కంపెనీ తవర్జి విషయంలో ప్రారంభమైన ఘర్షణలు క్రమేపీ సాయుధ పోరాటాలుగా మారాయి అన్నారు.ఆ పోరాటాల్లో ముఖ్యమైనది నొస్సం పాలెగాడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరు,బీకర పోరులో సైన్య అధ్యక్షుడిగా వడ్డే ఓబన్న పోషించిన విరోచిత పాత్రను చరిత్రలో తక్కువ చేయడం అత్యంత దురదృష్టకరం అన్నారు.భయం ఎరుగని వడ్డెరలు,బోయలు మరియు చెంచులతో కూడిన సంచార తెగల సైన్యాన్ని సమర్థవంతంగా నడిపించి దట్టమైన నల్లమల్ల అడవుల్లో సైతం కంపెనీ సైన్యాన్ని ఊచకోత కోసి ఉరకలు పెట్టించడంలో ముఖ్యపాత్ర పోషించిన వీరుడు ఒడ్డే ఓబన్న అని కొనియాడారు.ప్రతి వడ్డెర వీరుడు ఓబన్న చూపిన స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిరు.ఈ కార్యక్రమంలో గూడెం గ్రామ శ్రీ రాజ రాజేశ్వర వడ్డెర సంఘ సభ్యులు మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీసుల పేరుతో బెదిరింపులు

### ఇద్దరు వ్యక్తుల పై కేసు నమోదు

**కరీంనగర్ క్రైం,జనవరి 11,(ప్రజాజ్యోతి):**

పోలీసుల పేరుతో బెదిరింపులకు గురి చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్న ఇద్దరు వ్యక్తుల పై కేసు నమోదు చేశారు,కొత్తపల్లి ఎస్సై సాంబమూర్తి తెలిపిన వివరాల ప్రకారం హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం మాదన్నపేట గ్రామానికి చెందిన మహమ్మద్ అజ్మత్ పాషా శుక్రవారం తన ఆటో లో నలుగురు పురోహితులను తీసుకుని వేములవాడ దర్శనానికి వచ్చారు.తిరుగు ప్రయాణం శనివారం తెల్లవారుజామున 3.30 గంటలకు కొత్తపల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని అసిఫ్ నగర్ వద్ద ఇద్దరు వ్యక్తులు తన ఆటో ఆపి తాము పోలీసులమని చెప్పి తన వాహనానికి సంబందించిన పత్రాలు చూపించాలని అడిగారు,మొబైల్ లో పత్రాలను చూపించినప్పటికీ అవి సరిపోవని బౌతికంగా వెంట కలిగివుండాలి లేనందున డబ్బులు చెల్లించాలని బెదిరించారు, అనుమానం వచ్చిన బాధితుడు వారి ఐడెంటిటీ కార్డులు అడగగా అక్కడి నుండి పారిపోయారు,తనకంటే ముందు ఆపిన వాహనాల వద్ద డబ్బులు వసూలు చేసారని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనపై 308(3), 319(2), 204 ఆఫ్ బి ఎన్ ఎస్ – 2023, సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ జరిపి చెక్రాల రాజు తండ్రి హనుమంతు,గొట్టెముక్కల విజయ్ తండ్రి నర్సయ్య నిందితులను కనిపెట్టి అదుపులోకి తీసుకున్నామని కొత్తపల్లి ఎస్సై సాంబమూర్తి తెలిపారు.

## ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన గ్రామపంచాయతీ ఉద్యోగులు

**జగిత్యాల, ప్రజా జ్యోతి. జనవరి 11**

గ్రామపంచాయతీ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ప్రతినెల జీతాలు చెల్లించేందుకు గ్రీన్ ఛానల్ ద్వారా జీతాలు అందజేయాలని సిఎస్కు అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసినందుకు గాను ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ శనివారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి వినతి పత్రం సమర్పిస్తూ గత ప్రభుత్వ విడుదల చేసిన 51 జీవోను రద్దు చేయాలని ఇట్టి విష యమై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి మాకు న్యాయం చేయగలరని కోరుతూ వినతి పత్రం సమర్పించారు తప్పకుండా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి 51 జీవో పై ముఖ్యమంత్రితో చర్చిస్తామని తెలిపినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన జిల్లా కారోబార్లు. మరియు మండల పరిషత్ ఆఫీస్ ఆవరణలో సిఎం రేవంతన్న గారికి,ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క,పంచాయతీ రాజ్ మంత్రి వర్యులు శ్రీమతి సీతక్క గారికి పాలాభిషేకం చేయటం జరిగింది ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా నాయకులు ఆకుల కిరణ్ రెడ్డి,ప్రశాంత్, శంకర్ జగిత్యాల మండలం అధ్యక్షులు భరణి,గంగాధర్, E.గంగాధర్, సురేందర్, గంగాధర్, శ్రీనివాస్,



కైలాసం, గోపాల్, సాగర్, సత్తవ్వ,రాయికల్ మండల అధ్యక్షుడు మైపాల్ , జలంధర్, Mశ్రీనివాస్, శంకర్, ప్రశాంత్, నరేష్, జస్వంత్. బుగ్గారం మండలం నుంచి మధుసూదన్, నైజాం, నహీం, వెంకటేష్.తదితరులు పాల్గొన్నారు.

## ద గ్రావిటీ ఉన్నత పాఠశాలలో ముందోస్తు సంక్రాంతి సంబరాలు

**జగిత్యాల, జనవరి 11, ప్రజా జ్యోతి:**

జగిత్యాల పట్టణంలోని కృష్ణా నగర్ లోని ద గ్రావిటీ ఉన్నత పాఠశాలలో ముందస్తు భోగి సంక్రాంతి పండగను జరుపుకున్నారు. ఈ పండుగను విద్యార్థిని ,విద్యార్థులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పేరెంట్స్ తో సహా అందరూ భోగి మంటలు కాలుస్తూ దాని చుట్టూ జంటలతో సహా ఆటపాట ఆడుతూ ముందోస్తు సంక్రాంతి పండుగను జరుపుకున్నారు. అబ్బాయిలు పతంగులను ఎగరవేస్తూ, అమ్మాయిలు రంగవల్లి కార్యక్రమంలో రంగురంగుల ముగ్గులను వేశారు .చిన్న పిల్లలు వివిధ రకాల పాటలకు డాన్సులు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డా. టి.లక్ష్మి నారాయణ, కరెస్పాండెంట్ సంధ్యారాణి ఉపాధ్యాయ బృందం , విద్యార్థుల తల్లిదండ్రులు , విద్యార్థులు పాల్గొన్నారు



## వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆలపించిన భజనలు



**రాయికల్ జనవరి 11. ప్రజా జ్యోతి**

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామం లోని హనుమాన్ భజన మండలి వారు బండారి ముత్తయ్య సారధ్యంలో అంబారిపేట గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదినం ను పురస్కరించుకొని శుక్రవారం రోజు సాయంత్రం ఘనంగా భజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అల్లిపూర్ హనుమాన్ భజన మండలి అధ్యక్షులు అనుమల్ల మల్లేశం, బండారి ముత్తయ్య మరియు భజన మండలి సభ్యులు, మహిళలు, జగిత్యాల, చలిగల్ భజనపరులు పాల్గొన్నారు.

## వైభోపేతంగా గోదా రంగనాథ స్వామి కూడారై ఉత్సవాలు



**ఇల్లందకుంట,జనవరి 11, (ప్రజాజ్యోతి ):**

ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతా రామచంద్ర స్వామి ఆలయంలో శనివారం కూడారై ఉత్సవాలను అర్చకులు శేషం రామ చార్యులు, వంశీదర్ ఆచార్యులు ఆత్యంతవైభవంగా నిర్వహించారు. ఇత్తడి, వెండి గంగాళాల్లో పాయసాన్ని, చక్కెర పొంగలి ప్రసాదంగా తయారు చేసి గోదా రంగనాథ స్వామికి, అమ్మవార్లకు నివేదించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు .

## చల్లూరు లో పేకాట రాయుళ్ల అరెస్ట్

### వీణవంక ఎస్సై తోట తిరుపతి



**జమ్మికుంట, జనవరి 11, (ప్రజాజ్యోతి ):**

వీణవంక మండలంలోని చల్లూరు పరిధిలోని విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో పేకాట ఆడుతున్న 8 మందిని అరెస్టు చేసినట్లు ఎస్సై తోట తిరుపతి తెలిపారు. నమ్మదగిన సమాచారం రావడంతో పేకాట స్థావరంపై పోలీస్ సిబ్బందితో రైడ్ చేయాగ రెడ్ హ్యాండెడ్ గా పేకాడుతూ పట్టుబడిన వారిలో బొంగోని రాజు, గంజి నరేష్, బొంగోని రజినీకాంత్, పల్లెపు సదయ్య, చింతకింది భార్గవ్, గంజి శివాజీ, శివరాత్రి తిరుపతి, కొంచెం సతీష్ ఉన్నారు. వారి వద్ద 15,600 నగదు రూపాయలను స్వాధీనం చేసుకొని వీణవంక పోలీస్ స్టేషన్ కు తరలించారు. వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించడం జరుగుతుందని వీణవంక ఎస్సై తోట తిరుపతి తెలిపారు.

## చైనా మాంజాపై పిల్లలకు తల్లిదండ్రులు జాగ్రత్తలు చెప్పాలి

**మెట్ పల్లి ప్రతినిధి, జనవరి 11, ప్రజా జ్యోతి:**



సంక్రాంతి సంబరాలు పాఠశాల సెలవులు సందర్భంగా పిల్లలు పెద్దలు గాలిపటాలు ఎగురవేయడం వలన వాటిని ఉపయోగించిచైనా మాం జా వలన గత సంవత్సరం జరిగిన కొన్ని సంఘటనల్లో ప్రాణ నష్టం జరిగినదిని దీనిని దృష్టిలో పెట్టుకొని పిల్లలకు సంక్రాంతి సెలవు నేపథ్యంలో తల్లిదండ్రులకు చైనా మంజ పై అవగాహన పెంపొందించుకోవాలని, మాంజాతో జరిగే చెడు పరిమాణాలను పిల్లలకు వివరించాలని ఎన్.ఎస్.యు.ఐ కోరుట్ల కాన్స్టిట్యూషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ పేర్కొన్నారు.

## బీజేపీ మండల అధ్యక్షుడిగా బండ నర్సింహారెడ్డి

**కొడిమ్యాల,జనవరి 11,(ప్రజాజ్యోతి ):**



బిజెపి పార్టీ కొడిమ్యాల మండల అధ్యక్షునిగా అప్పారావుపేట గ్రామానికి చెందిన బండ నర్సింహారెడ్డి ఎన్నికయ్యారు.రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఆయనను నియమించినట్లు పార్టీ ఎన్నికల అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు.నర్సింహారెడ్డి గతంలో పార్టీకి చెందిన పలు విభాగాలలో చురుగ్గా పాల్గొన్నారు.నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.తనకు లభించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మండలంలో పార్టీని మరింత బలోపేతం చేస్తానని పేర్కొన్నాడు.

## ముస్లిం సెంట్రల్ కమిటీ అధ్యక్షుడికి సన్మానం



**మెట్ పల్లి ప్రతినిధి, జనవరి 11, ప్రజా జ్యోతి:**

ఇటీవల జరిగిన ముస్లిం సెంట్రల్ కమిటీ అధ్యక్ష ఎన్నికలలో ఎన్నికైన నూతన అధ్యక్షుడిగా మహమ్మద్ రజియోద్దీన్ అక్తర్ జానీ ని శనివారం ముస్లిం మైనారిటీ యూత్ సభ్యులు శాలువా, గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అక్తర్ జానీ మాట్లాడుతూ ముస్లిం మైనారిటీ ల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రహీమోద్దీన్, రెహమాన్, మదర్, ఫెరోస్, సల్లు, కలీమ్, ముఖిమ్, సుమేర్ తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా కే బోల్' పోస్టర్ ఆవిష్కరణ



**కొడిమ్యాల, జనవరి 11, (ప్రజాజ్యోతి ):**

దేశంలోని ప్రజాస్వామ్య విధానాల్లో యువత చురుకుగా పాల్గొనేలా, ప్రశ్నించే గొంతుకలను ప్రోత్సహించడం కోసం యంగ్ ఇండియా కే బోల్ కార్యక్రమం రూపొందించబడిందని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజుల అజయ్ గౌడ్ అన్నాడు.మండల కేంద్రంలోని శనివారం 'యంగ్ ఇండియా కే బోల్' పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని అన్నాడు.ప్రశ్నించే యువతను ప్రోత్సహించేలా,విద్య,ఉపాధి, సామాజిక న్యాయం,పాలన వంటి తదితర అంశాలపై ఈ కార్యక్రమంలో వివరించడం జరుగుతుందని,ఇవి నేటి యువత ఆకాంక్షలకు అనుగుణంగా ఉంటాయని పేర్కొన్నాడు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిలివేరి నారాయణ,ఏయంసి వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి,గోల్కొండ రాజు,మ్యాకల శ్రీకాంత్,లింగాల అజయ్,తాళ్లపెల్లి అంజయ్య గౌడ్,తిరుమలేష్,అంతడుపుల జలందర్ తదితరులు పాల్గొన్నారు.

## సౌదీలో సంక్రాంతి సందడి

**రాయికల్ జనవరి 11. ప్రజా జ్యోతి**

ఇసుక ఎడారులు అయితే ఏమి, కోడిపందేలు లేకున్నప్పటికీ మామిడి తోరణాలు, పసుపు కుంకుమలు, ముత్యాల ముగ్గులు, భోగి మంటలు, పిండి వంటలు, సంప్రదాయిక నూతన వస్త్రాల వయ్యారాలతో ఎడారినాట తెలుగు ప్రవాసీయులు సంక్రాంతి సందడి చేశారు.సౌదీ అరేబియాలోని దమ్మాం నగరంలో తెలుగు ప్రవాసీ సంఘమైన (సౌదీ అరేబియా తెలుగు అసోసియెషన్) ‘సాటా’ ఆధ్వర్యంలో శుక్రవారం 10 జనవరి 2025 నాడు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సంక్రాంతి సంబరాలు ఆటపాటలతో, సాంస్కృతిక కార్యక్రమాలు అంబరాన్నంటాయి. ఎక్కడో పరాయి గడ్డపై అందునా అరబ్బు దేశంలోనూ తెలుగుతనం ఉట్టిపడేలా సంక్రాంతి జరుగుతుందని తాను కలలో కూడా ఉహించలేదని హాజరైన ముఖ్య అథితులు అన్నారు. మొత్తం సౌదీ అరేబియాలోనే దమ్మాంలో సాటా బృందం ఏటా నిర్వహించే సంక్రాంతి ఉత్సవాలు ఒక మైలురాయి అని విభిన్న సంస్కృతుల సమ్మేళనమే సాటా అని సాటా అధ్యక్షుడు పేర్కొన్నారు. వైవిధ్యభరిత, ఉత్తేజభరిత ఉల్లాసవంతమైన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమం ముఖ్య అతిథులుగా గల్ఫ్ కన్వీనర్ మంద భూమ రెడ్డి, పెప్సీ రాజు కచ్చకాయల మోహన్, లక్ష్మి నారాయణ, చెన్నం శెట్టి శ్రీనివాస్, కొల్లూరు రాజిరెడ్డి, ఆకుల ఆదిరెడ్డి, బాలరాజు, సతీష్, ఫారుక్, చరణ్, శ్యామ్, మోహిద్ పాష పాల్గొనడం జరిగింది.



# ఘనంగా గోదాదేవి కల్యాణం,కుడార్రై ఉత్సవం

**జగిత్యాల, జనవరి 11, ప్రజా జ్యోతి:**

జగిత్యాల పట్టణంలోని పూరనిపేట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో ధనుర్మాసంలో వచ్చే 27 వ రోజున ఈ కుడరై ఉత్సవాన్ని జరిపారు ఈ ఉత్సవ విశేషం ఏమీ అనగా శ్రీ రంగ నాయుని సేవించడానికై శ్రీ గోదాదేవి ధనుర్మాసం లో ఉత్సవాన్ని ఆచరించి దానిలో భాగం గా 27 వ రోజున ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు ఈ కుడార్రై ఉత్సవాన్ని 1080 గంగాలతో కుఢార్రై పాయసంతో అమ్మవారికి సమర్పించి విచ్చేసినటువంటి ముత్తేదువులకు పసుపు బొట్టు తో పాటు పాయసన్ని ఇచ్చి ఉస్తావాన్నీ నిర్వహించారు ఈ కార్యక్రమ అనంతరం ఆలయంలో ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు లక్ష్మి నరసింహ స్వామి ఉపసకులు శ్రీ అరుట్ల పూర్ణచంద్ర చార్యుల చే





ఘనంగా శ్రీ గోదా దేవి మాతకు గోదా కల్యాణం కల్యాణం నిర్వహించారు తదుపరి విచ్చేసినటువంటి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, భక్తులు పాల్గొన్నారు

## ఘనంగా స్వాతంత్ర్య సమర యోధుడు ఒడ్డె ఓబన్న జయంతి

**జగిత్యాల రూరల్, జనవరి 11, (ప్రజా జ్యోతి )**

జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి కార్యక్రమంలో పాల్గొన్నా పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అదనపు రెవెన్యూ కలెక్టర్ లత మున్సిపల్ చైర్ పర్సన్ కాంగ్రెస్ నాయకులు వడ్డెర సంఘ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలి జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య ప్రధాన కార్యదర్శి యాదగిరి తిరుపతి మహేష్ యాదగిరి శంకర్ రాజ్ నర్సయ్య రాజేందర్ ఎల్లేశ్, వడ్డెర సంఘ సభ్యులు తదితర నాయకులు పాల్గొన్నారుఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గారు మాట్లాడుతూస్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి అధికారకంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం నేను హర్షం వ్యక్తం చేస్తున్నానుస్వాతంత్ర సమర యోధులలో ఎవరి పాత్ర ఏంటి అనేది సమాజంలో తెలియజేయాల్సిన బాధ్యత మన అందరి పైన ఉంది వడ్డే ఓబన్న జయంతి ఉత్సవ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడంతోని స్వాతంత్రం ఉద్యమంలో వారి పాత్ర వారి పోరాటం అనేది సభ్యసమాజానికి మనం తెలియపరిచినట్టు అవుతుంది అని అన్నారుశ్రమకు ప్రతిరూపం వడ్డెర జాతి అని చెప్పక తప్పదు అని అన్నారుభవన నిర్మాణ రంగంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నది ఒడ్డెర సమాజం వారి కులవృత్తి పరంగా శ్రమ పై ఆధారపడుతున్నారువడ్డెర జాతి కులస్తులకు భవన నిర్మాణ కార్యక్రమంలో వారిది ప్రధాన పాత్ర వారికి మైనింగ్లో కానీ ప్రభుత్వపరంగా ప్రత్యేక పర్సంటేజ్ కల్పించాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాను అని అన్నారుఉయ్యాలవారి నర్సింహా సైన్య అధ్యక్షునిగా బ్రిటిష్ వారితో స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు అని అన్నారువడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలలో కుల సంఘ సభ్యులతో పాటు అధికారులు నాయకులు పాల్గొన్నారు

## సమాజ హితం కొరకు రుద్రూర్ నుండి ధర్మపురి కి పాదయాత్ర

**జగిత్యాల జనవరి 11 ప్రజా జ్యోతి:**

బోధన్ కు చెందిన వ్యాపార వేత్త బచ్చు రాము , సతీమణి రమాదేవి,సమాజ హితం కోసం వారి బృందం తో కలిసి రుద్రూర్ నుండి ధర్మపురి కాలినడకన వచ్చారు. ఇలా రావడం ఇది రెండో సారి వారిని జగిత్యాల మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోటగిరి మురళి సన్మానించారు, ఈ సందర్భంగా బచ్చు రాము మాట్లాడుతూ సమాజంలో అందరూ బాగుండాలి అందులో మనం బాగుండాలి అంతేకాకుండా సమాజంలో అతివృష్టి అనావృష్టితో ప్రజలు ఎలాంటి నష్టాలు జరగకుండా, అలా అలాగే కరోనా వైరస్ లాంటి ప్రాణాంతక వైరస్లు ,వ్యాధులు రాకుండా సమాజ హితం



కోసం పాదయాత్ర చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.వీరి వెంట కోటగిరి మురళి కోటగిరి రాజేష్ప్రియాంక ,శ్రీమతి ,కోటగిరి రాజేష్, భక్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయాలి

### కేటీఆర్ పై అక్రమ కేసు పెట్టడం సరికాదు

### రైతులకు సాగు నిరంధించాలి

### కాంగ్రెస్ ప్రభుత్వం లో రైతులు విలవిల

### టబి ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్ రావు

**జగిత్యాల బ్యూరో జనవరి 11 ప్రజా జ్యోతి:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయాలని,

మాజీ మంత్రి కేటీఆర్ పై అక్రమ కేసులు పెట్టడం సరికాదని రైతాంగానికి సాగు నీరు వెంటనే అందజేయాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్ రావు పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. సందర్భంగాకల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ...జగిత్యాల జిల్లా ప్రజలకు, పాత్రికేయ మిత్రులకు, బి ఆర్ యస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు, మహిళ సోదరిమనులకు ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు...గడిచిన కొన్ని రోజులుగా జరుగుతున్న పరిణామాలు కేటీఆర్ గారిపై ఫార్ములా ఈ రేస్ కేస్ విషయంలో కావాలని అక్రమ కేసులు పెట్టడం, ఎన్ని అక్రమ కేసులు పెట్టిన ఎదుర్కోవడానికి సిద్ధం అని...కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని.....గ్యారంటీలు, హామీలు అమలు చేయడం లేదు.. తెలంగాణ తల్లి విగ్రహ మార్పు, టి యస్ ను టి జి గా మార్చడం ఇటువంటి మార్పులే.. రైతు రుణ మాఫీ ఇంకా కాలేదు..రైతు భరోసా ఏది... 15 వేలు ఇస్తామని 12 వేలు ఇస్తామని చెప్పడం...హామీలు, ప్రభుత్వ వైఫల్యం గురించి మాట్లాడుతున్నందున కేటీఆర్ పై అక్రమ కేసులు పెడుతున్నారని...ప్రజల దృష్టి మరలుస్తున్నారని... అని పేర్కొన్నారు...రైతులు నాట్లు వేయడం, కొన్ని ప్రాంతాల్లో నాట్లు అయిపోయినా ఇంకా నీటి విడుదల లేదని... కేసీఆర్ హయాంలో రైతులకు నీటి వసతి గురుంచి రెండు నెలల ముందే సమీక్ష సమావేశము ఏర్పాటు చేసి నీటి విడుదలకు చర్యలు తీసుకునే వారు...రిజార్వయర్లు నింపి దాని ద్వారా చెరువులు, ఎత్తి పోతల పథకం ద్వారా తొందరగా నీళ్లు అందించాలని పేర్కొన్నారు. పెద్దలు జీవన్ రెడ్డి మాట్లాడుతూ కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు మాట్లాడటం మంచి పద్ధతి కాదని...చెప్పారని దీనికి విద్యాసాగర్ రావు మాట్లాడుతూ పెద్దలు మీరు కూడా సీఎం గారికి చెప్పండి... కేసీఆర్ గారిపై అనుచిత వ్యాఖ్యలు చేయవద్దని...మేము మా ప్రభుత్వం అధికారంలో ఉన్నరోజుల్లో ఇటువంటి మాటలు మాట్లాడలేదని...గుర్తు చేశారు... కేసీఆర్, కేటీఆర్, హరీష్, కవిత గార్ల గురుంచి అనుచితంగా మాట్లాడితే ఊరుకోబోమని...ఎన్నికలు నిర్వహించే పరిస్థితి లేదు..కేసీఆర్ గారు తెలంగాణ ను భారత దేశంలో నెంబర్ 1 గా నిలిపారని... తెలిపారు...దావ వసంత సురేష్ గారు మాట్లాడుతూ...కేసీఆర్ గారు ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో అప్పటి ఎంపీ కవిత హరీష్‌రావు ,కొప్పుల ఈశ్వర్ సహకారంతో రోళ్లవాగు ప్రాజెక్ట్ పునరుద్ధరణ 0.25 టియంసి నుండి 1.టియం సి... పెంచడం జరిగిందని...మీరు అధికారంలో ఉన్నప్పుడు మీకు ఎందుకు గుర్తుకు రాలేదు....రోళ్లవాగు ప్రాజెక్ట్ మరో కమిషన్ ల ప్రాజెక్టు అనడం... మీరు విచారణ చేపట్టండి ఇదివరకే మాజీ మంత్రివర్యులు ఈశ్వర్ పత్రిక ముఖంగా చెప్పడం జరిగిందని... రైతులు నీటి గురుంచి కొట్లాడే పరిస్థితి ఉందని..రుణమాఫీ కాలేదు..రైతు భరోసా లేదు..మహాలక్ష్మి 2500 లేవు, పెన్షన్ పెంపు లేదు.. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ.. ప్రజల దృష్టి మరల్చాడానికే సీఎం గారి ప్రయత్నమని.. అక్రమ అరెస్టులు, నిర్బంధాలు తప్ప ఏమి లేదు అని ఏద్దేవా చేశారు...ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ గట్టు సతీష్, జగిత్యాల రూరల్ ఆయిల్నేని ఆనంద్ రావు, సారంగాపూర్ మండల అధ్యక్షుడు తెలు రాజు,రాయికల్ మండల అధ్యక్షుడు బర్కం మల్లేష్ యాదవ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ సాగి సత్యం రావు, చాంద్ పాషా,నరేష్, వొద్నాల జగన్, రమేష్, చందు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

